అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శనివారం 07 జనవరి 2023

నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలపై కేసు నమోదు

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

నెంబర్ లేకుండా నడుపుతున్న వాహనాలపై చౌటుప్పల్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు.రాచకొండ సిపి దేవేందర్ సింగ్ చౌహాన్ ఆదేశాలతో స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు సిఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో వాహనాలకునెంబర్స్ లేకుండా నడుపుతున్న 20వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేసినట్లు ఎస్సై సైదులు,పాండు లు తెలిపారు. వాహనాలకు నంబర్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అన్నారు.

క్యాలెండర్ ను ఆవిష్కరించిన జెడ్పీచైర్మెన్

నవతెలంగాణ -భువనగిరిరూరల్

తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ను జెడ్పీ కార్యాలయంలో జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , వైస్ చైర్మెన్ ధనావత్ బీకు నాయక్, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో శ్రీ సిహెచ్ కృష్ణారెడ్డి లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో బి శ్రీనివాస్ రావు , రాష్ట్ర అధ్యక్షులు ఏపాల సత్యనారాయణ రెడ్డి , యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అప్పల చంద్రమౌళి, టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి , నల్గొండ జిల్లా అధ్యక్షులు రాంబాబు, యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ సెక్రెటరీ రచ్చ ప్రభాకర్ రెడ్డి , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి , తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రూ.40 కోట్లతో శర వేగంగా అభివృద్ధి పనులు

- అందమైన పట్టణంగా చండూరు

మత్రి కె.తారక రామారావు

నవతెలంగాణ- చండూరు

చండూరు పట్టణం లో 40 కోట్ల రూపాయల తో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, రాబోయే నాలుగైదు నెలల్లో అభివద్ధి కార్యక్రమాలతో అందమైన చండూర్ పట్టణం గా చేస్తామని రాష్ట్ర పురపాలన, పట్టణ అభివృద్ధి,పరిశ్రమలు,చేనేత,జౌళి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.శుక్రవారం మంత్రి చండూరు మండల కేంద్రంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. 30 కోట్ల రూపాయలతో నిర్మించే డబుల్ రోడ్డు నిర్మాణం పనులకు, రెండు కోట్ల 50 లక్షలతో మురుగు కాలువల నిర్మాణానికి, మూడు కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, రెండు కోట్లతో నిర్మించే నూతన పురపాలక సంఘ భవన నిర్మాణ పనులకు, రెండు కోట్ల రూపాయలతో నిర్మించే సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులకు, 50 లక్షలతో నిర్మించే మున్సిపల్ వాణిజ్య సముదాయ నూతన భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గత డిసెంబర్ 1న మునుగోడులో మున్సిపల్, పంచాయతీ రాజ్, రోడ్లు, నీటిపారుదల, విద్యుత్,గహ నిర్మాణ శాఖల కు సంబంధించి మంత్రులు, అధికారులతో చర్చించి అభివద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రణాళిక రూపొందించి అందులో భాగంగా చండూరులో 40 కోట్లలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. 8 కోట్ల 91 లక్షల 75 వేల రూ. ల తో గట్టుప్పల్, తేరటి కల్ చేనేత క్లస్టర్లకు శంకుస్థాపన చేసుకున్నామన్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి జిల్లా ల మున్సిపాలిటీలలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేస్తున్నామని తెలిపారు.ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్ రావు పాలనలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు తెలిపారు. గతంలో నల్లగొండ గోసపడ్డ జిల్లా అని, తాగునీరు లేక ఫ్లోరోసిస్ నీటితో బొక్కలు వంకరపోయాయని, ముఖ్యమంత్రి నేతత్వంలో తెలంగాణ సాధించుకున్నాక మిషన్ భగీరథ ద్వారా ఫ్లోరోసిస్ రక్కసిని తరిమేసామన్నారు. శివన్నగూడెం,లక్ష్మణా పురం రిజర్వాయర్ల ద్వారా సాగునీటి వసతి కల్పిస్తామని తెలిపారు. చండూరులో ఇంకా ఏమైనా అసంపూర్తి సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని తెలిపారు.



పేదవారి పట్ల గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయలేని విధంగా గతం లో ఉన్న 29 లక్షల పెన్షన్ లు రాష్ట్ర ప్రభుత్వం బీడీ, నేత, గీత, ఒంటరి మహిళ, వికలాంగులు, వృద్ధులు అందరికి అండగా ఉంటూ ఆసరా పెన్షన్లతో నేడు రాష్ట్రంలో 46 లక్షల మందికి పెన్షన్లు కల్పించి వారి లబ్ది చేకూర్చడం జరిగిందని అన్నారు.

ప్రతి పేద ఇంటికి సంక్షేమ కార్యక్రమాలు

ప్రతి పేద వాని గడప గడప కు దరి చేరేలా సంక్షేమ కార్యక్రమాలు ప్రణాళిక బద్ధంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర పురపాలన,పట్టణ అభివృద్ధి,పరిశ్రమలు,చేనేత శాఖ మంత్రి కె.తారక రామారావు అన్నారు.శుక్రవారం గట్టుప్పల్ మండలం లో 2 కోట్ల రూ.లతో నిర్మించనున్న సీసీరోడ్లు,డ్రైన్ లకు మంత్రి శంఖు స్థాపన చేశారు. అదే విధంగా 8 కోట్ల 91 లక్షల 75 వేల రూ. ల తో గట్టుప్పల్, తేరట్ పల్లి చేనేత సమూహాలకు భూమి పూజ,నేతన్నకు సహాయం చేసే సంక్షేమ పథకాలు అంద చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నేతన్న కు ఇచ్చిన మాట ప్రకారం వంద శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తామని చెప్పి శంకు స్థాపన చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ చేనేత క్లస్టర్ల వల్ల గట్టుప్పల్ లో 460 మంది , తేరట్ పల్లి లో 190 మంది లబ్ది దారులకు మేలు కలుగుతుందన్నారు. రెండు నెలల క్రితం నవంబర్ 6 న మును గోడ్ నియోజక వర్గ శాసన సభ్యులు గా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని గెలిపించారని,గెలిపించిన తర్వాత రెండు సార్లు నియోజకవర్గంలో పర్యటించి నట్లు తెలిపారు.మళ్లీ ఫిబ్రవరి లో వస్తానని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర చేనేత వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గట్టుప్పల మండల కేంద్రానికి వచ్చిన మంత్రి కేటీఆర్‌కు వినతి పత్రం అందజేశారు. ముందు గా చండూరు లో హెలిపాడ్ కు చేరుకున్న మంత్రి కెటిఅర్ కు జిల్లా కలెక్టర్ టి.వినయ్ కష్ణా రెడ్డి,జడ్‌పిచైర్మన్ బండ నరేందర్ రెడ్డి,శాసన సభ్యులు కూసు కుంట్ల ప్రభాకర్ రెడ్డి లు పుష్ప గుచ్ఛం తో స్వాగతం పలికారు.హెలిపాడ్ నుండి నేరుగా గట్టుప్పల్ మండల కేంద్రం కు చేరుకున్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి,రాష్ట్ర రైతు బంధు అధ్యక్షులు,జడ్.పి.చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎం.ఎల్.సి.లు ఎల్. రమణ,ఎం.సి.కోటి రెడ్డి,శాసన సభ్యులు కూసు కుంట్ల ప్రభాకర్ రెడ్డి,కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్,రవీంద్ర నాయక్,జిల్లా కలెక్టర్ టి.వినయ్ కష్ణా రెడ్డి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా,అర్‌డిఓ జయ చంద్ర రెడ్డి,స్థానిక ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు .

రూ.100 లక్షల కోట్లు అప్పులు చేసిన మోడీ

రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్

హుజూర్‌నగర్ : ఇప్పటివరకు పనిచేసిన 14 మంద్రి ప్రధానమంత్రులు రూ.56 లక్షల కోట్లు చేస్తే ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ మాత్రం రూ.100 లక్షల కోట్లు అప్పులు చేశారని రాష్ట్ర



ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఆరోపించారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో ఈఎస్‌ఐ డిస్పెన్సరీ సబ్ ట్రెజరీ కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించారు.పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివద్ధి కార్యక్రమాలను వివరించారు. ఎమ్మెల్యేగా సైదిరెడ్డి గెలిచి మూడేండ్ల రెండునెలలవుతుందన్నారు. గెలిచిన మూడవ రోజు 26 అక్టోబర్ కేసీఆర్ విజయోత్సవ సభ నిర్వహించి హుజూర్‌నగర్ అభివద్ధికి కట్టుబడి ఉంటామని వాగ్దానం చేశామన్నారు.ఈ మూడేండ్ల కాలంలో రూ.3 వేల కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. సాగునీటి రంగాలకు రెండు వేల కోట్ల రూపాయలు మంజూరు చేశామని పేర్కొన్నారు. లిఫ్టులు,కాలువల మరమ్మతులకు ఈ నిధులు మంజూరయ్యాయని తెలిపారు.రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు.ఎస్‌టీఓ కార్యాలయం ప్రారంభించుకుందామని, ఈఎస్‌ఐ ఆస్పత్రి డిస్పెన్సరీ ప్రారంభించుకుందామన్నారు.స్థానిక న్యాయవాదుల కోరిక మేరకు అడిషనల్ డిస్ట్రిక్ మెజిస్ట్రేట్ కోర్టు కూడా మంజూరైందని తెలిపారు. స్థానిక శాసనసభ్యుడు శానంపూడి సైదిరెడ్డి కోరిక మేరకు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మున్సిపాలిటీ భవనం కోసం, యువత కోసం జిమ్ములు, స్థానిక మేళ్ల చెరువు మండలంలోని శివాలయం అభివద్ధికి అదేవిధంగా జాన్‌పాడు దర్గా అభివద్ధికి హుజూర్‌నగర్,నేరేడుచర్లలో స్టేడియం ఏర్పాటుకు నేరేడుచర్ల మున్సిపాలిటీ భవన నిర్మాణానికి, ఇతరఅభివద్ధి పనులకు మరో రూ.30 కోట్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ భారత దేశంలోనే కాదు ప్రపంచంలో కూడా గొప్ప గుర్తింపు తెచ్చుకున్న మేధావి అన్నారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గానికి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఇప్పటికే 85శాతం పూర్తి చేశామని, మరో 15శాతం కూడా పూర్తి చేస్తామన్నారు.స్థానిక ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో చేయని అభివద్ధి కార్యక్రమాలను తాను చేసి చూపెట్టానన్నారు.హుజూర్‌నగర్‌లో ఆర్డీఓ కార్యాలయం నియోజకవర్గ పరిధిలో చెక్ డ్యాములు, గ్రామగ్రామాల్లో తండాలలో సీసీరోడ్లు ఎప్పటికీ పూర్తి చేశామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ విజయసింహారెడ్డి, రైతుబంధు రాష్ట్ర చైర్మెన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి,ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్యయాదవ్, భాస్కర్‌రావు, నోముల భగత్‌కుమార్, గాదరికిశోర్‌కుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి, వేముల వీరేశం, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు, హుజూంనగర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంతగాని, ఎంపీపీ ముడావత్ పార్వతి కొండానాయక్,బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చిట్యాలఅమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్ పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చండూర్

కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం చండూరు మార్కెట్ యార్డ్‌లో సీపీఐ(ఎం) మునుగోడు నియోజకవర్గ సమావేశం నాంపల్లి చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగానికి నష్టం కలిగించే నల్ల చట్టాలను దొడ్డి దారిన పార్లమెంట్లో ప్రవేశ పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రభుత్వాలు పేదలకు ఇచ్చే సబ్సిడీలను ఎత్తివేసేందుకు కేంద్రం విద్యుత్ సంస్కరణల తేచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి ఉచిత విద్యుత్ ఇస్తున్నప్పటికి కేంద్రం ఉచిత విద్యుత్‌కు మంగళం పాడేందుకు రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాలరాస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా మొత్తం రైతాంగానికి ఉచిత విద్యుత్ అందజేయాలన్నారు. పెరుగుతున్న ధరలు అదుపు చేయకుండా కేంద్రం నిత్యావసర సరుకుల చట్టం తెచ్చి పేదలపై బారాలు మోపే కుట్ర చేస్తుందన్నారు. ధరల పెరుగుదల నియంత్రణ చట్టం చేయాలన్నారు. కనీస మద్దతు ధర చట్టం తెస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఏండ్ల తరబడిగా తత్సారం చేస్తుందన్నారు. వెంటనే పార్లమెంటులో కనీస మద్దతు ధర



చట్టం చేయాలన్నారు. రైతు ఆత్మహత్యల నిరోధక చట్టం చేయాలని పేర్కొన్నారు. మోడీ 8 ఏండ్ల పాలనలో దేశ వ్యాప్తంగా 4.5లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. మునుగోడు నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. రైతు రుణ మాఫీని ఏకకాలంలో అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసినట్టే రవాణ రంగాన్ని నాశనం చేశేందుకు కుట్ర చేస్తుందన్నారు. కేరళ ప్రభుత్వ తరహా సంక్షేమ చట్టాలను అమలు చేయలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, మండల కార్యదర్శి బొట్టు శివకుమార్, ఏర్పుల యాదయ్య, ఏసరని శ్రీను, నాంపల్లి చంద్రమౌళి, మోగుదాల వెంకటేశం, జేరిపోతుల ధనంజయ, అచ్చిన శ్రీను, వరికుప్పల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

మురికికూపంగా మారిన రాంనగర్‌ను శుభ్రపర్చాలని నిరసన

నవతెలంగాణ - భువనగిరి

పట్టణ పరిధిలోని మురికికూపంగా మారిన 8వ వార్డు రాంనగర్‌లో పరిశుభ్రంగా చేయాలని బాధితుల సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రాంనగర్‌లో నెలల కొద్దిగా మురుగు నీరు నిల్వ ఉంటుందని ,కాల్వల నీళ్ల విముక్తి కల్గించాలని అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఫొటోలు, మురుగు కాల్వల ఫొటోలు, ఫ్లెక్సీ ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు ,మున్సిపల్ చైర్మన్ వ్యవహరించిన తీరును వార్డు ప్రజలు ఫొటోలు కాదు సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నిజమైన ప్రజానాయకులు అయితే ఇక్కడనే ఉండాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనకు కాంగ్రెస్, సీపీఐ(ఎం) నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ మాట్లాడారు. రాంనగర్‌లో మురుగు కాల్వల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల చుట్టూ మురుగు కాల్వ నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ వార్డు అభివృద్ధి కోసం టీయుఎఫ్ఐడీసీ రూ.50 లక్షలు



కేటాయించినా సమస్యలు ఉన్న పేద దళిత కాలనీ రామ్‌నగర్‌కు ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ , బీజేపీ కౌన్సిలర్ రత్నాపురం బలరాం ,ఉదయగిరి విజయ్ కుమార్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కోటేష్, కాంగ్రెస్ కౌన్సిలర్లు పడిగెల రేణుక ప్రదీప్, ఈరపాక నరసింహ, 8వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ కోరారు. దండు మల్కాపురం గ్రామానికి చెందిన రాసాల మల్లేశం కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనారోగ్యాలకు గురవుతున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయక నిధి వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు మస్తాన్ బాబు, నాయకులు బాలరాజు, శ్రీధర్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 113 of 2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PVT LTD, Miryalaguda Branch, Represented by its Senior Assistant, N.Raj Kumar, S/o. Bixam, Age about 33 years,R/o. Nalgonda Town and District. ....DISPUTANTAND

AND

1). Paturi.Jyothi, W/o. Lakshmi Narayana, DOB: 14-03-1974, OCC:Vani Mahal Family Resturent, Sagar Road, Miryalaguda (Town&Mndl), Nalgonda (Dist.).R/o.H.No:19-835/1,Reddy Colony, Miryalaguda(Town&Mndl),Nalgonda(Dist.)
2).Gudapati.Gunakar,S/o.Sudhakar Raju,DOB:21-10-1996,OCC:Khalasi Helper, (Emp.No: 2462980 0275) O/O: South Central Railway,Guntur Division, Miryalaguda(Town&Mndl),Nalgonda (Dist). R/o.H.No.:3-125/2, Opp: Venkateswara Temple, Sivareddy Palem, 1St Line, Pedakakani, Guntur, Guntur(Dist.)
3).Miryala.Vinod Kumar, S/o.Krishnaiah, DOB:19-05-1978,OCC:Business,Vimala Kiranam,Shanthi Nagar, Miryalaguda (Town&Mndl),Nalgonda(Dist.).R/o. H.No:18-200, Near Committee Hall, Shanthi Nagar, Miryalaguda (Town&Mndl), Nalgonda(Dist.)
4).Perumalla.Nagesh, S/o.Janaiah, DOB: 08.04.1975, OCC: Secondary Grade Teacher (Emp.No:1924408) O/O:Primary School,Revulapenta(Vi.),Vemulapally(Md.)Nalgonda(Dist.). R/O:H.No:18-261, Near Committee Hall, ShanthiNagar, Miryalaguda (Town&Mndl), Nalgonda(Dist.)
5).Kandukuri.AnanthaChary,S/o.KanakaChary,DOB:18.08.1988,OCC:Watchman(Emp.NO:2901838),O/O:N.S.C.O&M.,Sub Division,Miryalaguda(Town&Mndl),Nalgonda(Dist). R/O: Thopucherla(Vi.) Madugulapally (Mndl), Nalgonda(Dist.).
....Defendants/Opponents/Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series MVLC- 54 Ticket No. 34 which was sanctioned bearing prior sanction order No. NG141020P156/2020 and date on 14-10-2020 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.

As on the date of filing disputed Claim is Rs. 4,22,754-00. You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on Dt.:23.01.2023 at 11.00 A.M., in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT.
DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 116 of 2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PVT LTD, Miryalaguda Branch, Represented by its Senior Assistant, N.Raj Kumar, S/o. Bixam, Age about 33 years, R/o. Nalgonda Town and District. ....DISPUTANTAND

AND

1). Vecha.Satish, S/o. Khadereshwara Rao, DOB: 04-04-1983, OCC: Santhoshi matha Traders, Miryalaguda (Town& Mndl),Nalgonda(Dist.). R/o.H.No:13-170, Seetharam Puram Miryalaguda (Town& Mndl), Nalgonda(Dist.).
2).Nerella.Venkatesh,S/o.Rajanna,DOB:1-07-1989,OCC:Police Constable (A.R.), (P.C.No:7974), (Emp.No: 1471085) O/O: Rachakonda City.R/o. H.No:1-207,1 St Ward,Nagaiah Pally, Boddu chintalapalle (Vi)Geesugonda(Mndl), Warangal(Dist.).
3).Madishetti.Sneha,D/o.Mallikarjun,DOB: 14-10-1996,OCC:Assistant Engineer (Tech), (Emp.No: 1073063) O/O: Superintending Engineer, OMC/MEB (East),TS TRANSCO, Karimnagar (Town&Dist).R/o.H.No:4-25, Vanchanagiri(Vi),Geesugonda (Mndl), Warangal (Dist.).
4).Neela.Venkat Ganesh,S/o.Anjaiah, DOB:25.05.1982, OCC: Uma Traders, Miryalaguda. R/O:H.No:21-158/12,Islaam Puram,Miryalaguda(Town&Mndl), Nalgonda(Dist.).
....Defendants/Opponents/Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series MVLB- 15 Ticket No. 29 which was sanctioned bearing prior sanction order No. 309/2018 and date on 22-11-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982. As on the date of filing disputed Claim is Rs. 4,49,000-00

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on Dt.:23.01.2023 At 11.00 A.M., in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT.
DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 117 of 2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PVT LTD, Miryalaguda Branch, Represented by its Senior Assistant, N.Raj Kumar, S/o. Bixam, Age about 33 years, R/o. Nalgonda TownandDistrict. ....DISPUTANT

AND

1). Anumula.Shantha Kumari, W/o. Srinivasulu, DOB: 13-10-1985, OCC: Assistant Prof (H.O.D.), O/O:Mina Institute Of Engineering & Technology For Women,Near Fire Station, Ramchandra gudem, Miryalaguda (Town&Mndl), Nalgonda(Dist).R/o.H.No:12-5, Seetharam Puram Miryalaguda (Town &Mndl), Nalgonda(Dist.).
2).Anumula.Srinivasulu,S/o.Markendeya, DOB:12-06-1969, OCC:Pharmacist, (Emp.No:1927845) O/O: Govt.Ayurvedic Dispensary, Janpahad(Vi), Palakaveedu (Mndl),Suryapet(Dist).R/o. H.No:12-5,Seetharam Puram Miryalaguda (Town &Mndl),Nalgonda(Dist.).
3).Yalakani.Srinivas,S/o.Saidulu(Late),DOB:07-11-1966,OCC:Medical Officer, (Emp.No:1957366) O/O: Govt.Ayurvedic Dispensary, Janpahad(Vi), Palakaveedu (Mndl),Suryapet(Dist).R/o. H.No:9-77-2/2,Plot No:03,Street No:01,Uday Nagar Colony,Boduppal,Ghatkesar (Mndl), K.V.Ranga Reddy (Dist.).
4).Bhukya.Kishan,S/o.Ramu, DOB: 16.08.1971, OCC: Scavenger- Cum-Sweeper (Emp.No:1927703) O/O:Govt. Unani Dispensary, Pedaveedu (Vi), Mattampally(Mndl), Suryapet (Dist.). R/O:H.No: Padya Thanda,Sajjapuram(Vi), Palakaveedu(Mndl), Suryapet(Dist.).
5).Bandanakanti.Ashoka Chary, S/o.Keshaiah, DOB:12.07.1989, OCC: Gold Business, R/O:H.No:7-171/2, Chaitanya Nagar, Miryalaguda (Town&Mndl), Nalgonda(Dist.).
...Defendants/ Opponents/Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series MVMR- 04 Ticket No. 17 which was sanctioned bearing prior sanction order No. 79/2018 and date on 04-04-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982. As on the date of filing disputed Claim is Rs. 5,05,000-00. You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on Dt.:23.01.2023 At 11.00 A.M., in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT.
DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 99 of 2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PVT LTD, Miryalaguda Branch, Represented by its Senior Assistant, N.Raj Kumar, S/o. Bixam, Age about 33 years,R/o. Nalgonda Town and District. ....DISPUTANT

AND

1). Dabbikar.Veeroji, S/o. Narsoji, DOB: 14-06-1968, OCC:Real Estate& Business, R/o. H.No: Plat.No:402,SSR Residency, Road No:2,Street No:08,Vijaypuri Colony, Kothapet,Saroor Nagar, K.V.Ranga Reddy(Dist).
2).P.Manemma, S/o. Veeroji, DOB: 25-07-1970, OCC: Assistant Librarian (EMP.ID: 2900807), O/O:Nagarjuna College, Nalgonda(Town&Dist).R/o. H.No:14-166, Seetharam Puram, Miryalaguda (Town& Mdl), Nalgonda(Dist).
3).Rachamalla.Veeraiah,S/o.Sattaiah,DOB:10-06-1980, OCC:Cine Hair Cutting Saloon, Miryalaguda (Town&Mdl), Nalgonda(Dist).R/o. H.No: 18-520, Santhosh Nagar,Miryalaguda (Town&Mdl), Nalgonda(Dist).
4).Gogikar.Vinod kumar, S/o.Satya narayana, DOB:16.04.1983, OCC: Fireman (EMP.ID:2611129), O/o:Fire Station,Nalgonda(Town&Dist).R/o. H.No: 14-111, Seetharam Puram,Miryalaguda (Town&Mdl),Nalgonda(Dist).
....Defendants/Opponents/Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series MVLC- 49 Ticket No. 12 which was sanctioned bearing prior sanction order No.78/2018 and date on 04-04-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982. As on the date of filing disputed Claim is Rs. 1,87,400-00.

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on Dt.:23.01.2023 At 11.00 A.M., in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT.
DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 105 of 2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PVT LTD, Miryalaguda Branch, Represented by its Senior Assistant, N.Raj Kumar, S/o. Bixam, Age about 33 years,R/o. Nalgonda Town and District. ....DISPUTANT

AND

1). Dheeravath.Tulsiram, S/o. Manthyi, DOB: 01-07-1974, OCC:Handling Labour (113715). O/O:F.C.I., Miryalaguda(Town& Mndl),Nalgonda(Dist). R/o.H.No:5-272/1,Tikya Thanda(Vi), Miryalaguda (Mndl)Nalgonda(Dist.).
2).Nenavath.Venkanna,S/o.Saida,DOB:06-05-1977,OCC:School Asst. (English), (Emp.No:1932541) O/O:Z.P.H.S. School, Nidamanoor(Vi&Mndl),Nalgonda(Dist.)..R/o.4-49,Dubba Thanda,Near Fci, Miryala guda(Mndl)Nalgonda(Dist).
3).Banavath.Sakru,S/o.Biksha,DOB:08-05-1973,OCC:School Assistant (Telugu),(Emp.No:1931998) O/O: Z.P.H.S.School ,Wadapally (Vi),Damara Cherla(Mndl),Nalgonda(Dist.).R/o. H.No: 3-26/1,Valya Thanda, Miryala guda (Mndl) Nalgonda(Dist.).
4).Lavudi.Hatti, S/o.Somla, DOB: 12.03.1991, OCC: Police Constable (P.C.NO:3819) ,O/O:Police Station (Rural), Nalgonda(Town&Dist). R/O:H.No:8-47,Lavudi Thanda, Miryalaguda (Mndl), Nalgonda(Dist.).
....Defendants/Opponents/Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series MVMR- 04 Ticket No. 25 which was sanctioned bearing prior sanction order No.79/2018 and date on 04-04-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982.As on the date of filing disputed Claim is Rs. 4,51,663-00

You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on Dt.:23.01.2023 At 11.00 A.M., in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT.
DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

SUMMON NOTICE
BEFORE THE HON'BLE DEPURTY REGISSTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT AT NALGONDA
FILE No. A.A/CF/No. 104 of 2022

BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PVT LTD, Miryalaguda Branch, Represented by its Senior Assistant, N.Raj Kumar, S/o. Bixam, Age about 33 years, R/o. Nalgonda Town and District. ......DISPUTANT

AND

1). Dheeravath.Vinod Kumar, S/o. Thulasya, DOB: 20-03-1995, OCC: Agriculture&Civil Contractor. R/o.H.No: Tikya Thanda(Vi), Miryalaguda (Mndl) Nalgonda(Dist.).
2).Dharavath.Hanuma,S/o.Lalya,DOB:11-05-1969,OCC:Higher Grade Assistant, (S.R.No:517988) , O/O:L.I.C. Of India, Miryalaguda(Town&Mndl),Nalgonda(Dist.) .R/o.18-1543,Near Goutham Model School,Raghavendra Colony, Miryalaguda (Town&Mndl),Nalgonda(Dist.).
3).Banothu.Narendar,S/o.Peeru Nayak,DOB:10-05-1988,OCC:Assistant Grade-II(Technical) , (Emp.No:278392) O/O: Food Corporation Of India,Kodad(Town&Mndl),Nalgonda(Dist.). R/o.H.No:1-12/1,Jajireddy Gudem, Parsaya Pally, Nalgonda(Town&Dist.).
4).Kethavath.Hari Lal, S/o.Sandhya, DOB:15.04.1984, OCC: Police Constable(P.C.No:4581) , O/O:Police Station ,Piduguralla,Guntur(Dist). R/O: H.No:Chinthala Thanda ,Vijaya puri South , Guntur(Dist.).
....Defendants/Opponents/Respondents.

Where as the above named Disputant has made an application for reference of the dispute with regard to non payment of subscription U/s 32 of Chit Fund Act 1982, and Demand for consolidated payment of future subscriptions with interest U/s 33 of Chit Fund Act, 1982, for the chit series MVLB- 15 Ticket No. 16 which was sanctioned bearing prior sanction order No.309/2018 and date on 22-11-2018 to be examined under the provisions of Section 64 of Chit Funds Act 1982. As on the date of filing disputed Claim is Rs. 4,42,933-00. You are hereby directed to appear before the Deputy Registrar of Chits/Arbitrator, Nalgonda District Registrar Office Municipal Complex Nalgonda Town and District. In person duly on Dt.:23.01.2023 At 11.00 A.M., in the show cause why the application should not be complied with that we may cause for to be done.

Please take notice that if no appearance is made on the above mentioned date and time and no counter is filed, the case will be disposed on its merits as exparte.

DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR NALGONDA DISTRICT.
DISTRICT REGISTRAR OFFICE MUNCIPAL COMPLEX NALGONDA.

మొక్కలను సంరక్షించుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



పట్టణంలోని ప్రజలు తమ ఇంటి పరిసరాలలో మొక్కలకు పాదులు తీసి నీటిని పోసి సంరక్షించుకోవాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి అన్నారు. హరిత శుక్రవారంలో భాగంగా పట్టణంలోని 13వ వార్డు ప్రజలతో కలిసి హనుమాన్ గుడి ప్రాంతంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు హరిత శుక్రవారం రోజు పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటాలని సూచించారు. కుండీలు, కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకొవాలని ఫ్రైడే, డ్రై డేగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ ఉట్కూరు వెంకటరెడ్డి, డీఈ వెంకన్న, ఏఈ రవీందర్, హరితహారం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

2

శనివారం 07 జనవరి 2023

ఎస్టీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-పెద్దవూర

మంజూరైన ఎస్టీ కార్పొరేషన్ రుణాలను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ సక్కునాయక్ ఆధ్వర్యంలో శుక్రవారంకోమటి కుంట తండాలో సీసీ రోడ్ల శంకుస్థాపనకు వచ్చిన ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డికి వినతిపత్రం అందజేచేశారు. ఈ సందర్భంగా సక్కునాయక్ మాట్లాడుతూ గిరిజనులు దరఖాస్తు పెట్టుకొని రెండేండ్లయినా ఇప్పటికి ఎస్టీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయలేదని తెలిపారు. గత రెండేళ్లుగా వచ్చిన ఎస్టీ కార్పొరేషన్ రుణాలను రాజకీయ వర్గపోరు తోటి గిరిజనులకు వచ్చే సంక్షేమ పథకాలకు అడ్డు తగులుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో మండలంలోనూ ఇదే వర్గ పోరుతో గిరిజనులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని అన్నారు. వెంటనే ప్రజా సమస్యల పై దృష్టి సారించి వారికి వచ్చే ఎస్టీ కార్పొరేషన్ రుణాలను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పిల్లలకు సమాన అవకాశాలు ఇవ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



తల్లిదండ్రులు అమ్మాయిలు, అబ్బాయిలు అనే వ్యత్యాసాన్ని విడనాడి స్త్రీ పురుష భేదం లేకుండా ఇద్దరికి సమాన అవకాశాలు, సమాన విద్యను అందించినప్పుడే ఈ సమాజంలో స్త్రీ పురుష వ్యత్యాసాలు తొలగి సమాజంలో లింగ సమానత్వం సిద్ధింపబడుతుందని ప్రముఖ వైద్యులు డాక్టర్ జీవనజ్యోతి, డాక్టర్ సరిత అన్నారు. శుక్రవారం స్థానిక మిర్యాలగూడలోని శాస్త్ర స్కూల్లో ధీర సంస్థ గైనకాలజిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వయో లెన్స్ అగెనెస్ట్ విమెన్ ప్రోగ్రాంలో పాల్గొని మాట్లాడారు. స్త్రీ పురుష సమానత్వానికి కుటుంబ వ్యవస్థ బీజమని, కుటుంబం నుంచే సమూలమైన మార్పులు తీసుకు వచ్చినప్పుడే లింగ సమానత్వం చోటుచేసుకుని, సమాజం పురోభివృద్ధి చెందుతుందన్నారు. స్త్రీలపై శారీరకంగా , మానసికంగా, ఆర్థికంగా ఎలాంటి ప్రలోభాలకు గురిచేసిన అది స్త్రీ హింస కిందికే వస్తుందని, అటువంటి వారిపట్ల కఠినమైన చట్టాలు ప్రభుత్వాలు అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సింధు, కరస్పాండెంట్ శ్రీధర్‌రెడ్డి, ప్రజాసైన్స్ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవినీతి ఏవోను సస్పెండ్ చేయాలి

- సీఎం క్యాంప్ ఆఫీస్‌కు ఎస్ఎఫ్ఐ ఫిర్యాదు

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్ర జిల్లా గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలోని ఏవో జాఫర్ అవినీతిని అరికట్టి సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం క్యాంప్ ఆఫీసుకు పోస్టు ద్వారా సమాచారం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి నరేష్, ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ డివిజన్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్‌లో సీఎం క్యాంపా ఆఫీసుకు నల్లగొండ జిల్లా గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో అవినీతి ఏవోను సస్పెండ్ చేయాలని స్పీడ్ పోస్ట్ చేసినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన భోజనం నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేస్తుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏవో తనకు పర్సెంటేజు ఇవ్వడం లేదని పేద గిరిజన విద్యార్థుల పట్ల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. గిరిజన విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఏవో జాఫర్‌పై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కోర్ర సైదా నాయక్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వదూద్, మూడవత్ జగన్‌నాయక్, దామరచర్ల మండల కార్యదర్శి ధీరవత్ వీరన్న, ఉపేందర్, సమ్మద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలోని ఏవోను సస్పెండ్ చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండలో సీఎం క్యాంప్ ఆఫీస్‌కు లేఖను పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకలు సైదా, జగన్, వీరన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల ఒత్తిడి సరికాదు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ నియోజకవర్గం లో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలు విద్య సంవత్సరం పూర్తి కాకా ముందుకే విద్యార్థుల పూర్తి ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేయడం సరికాదని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడలో ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. మిర్యాలగూడలో ప్రయివేటు పాఠశాలల యాజమాన్యులు విచ్చలవిడిగా విద్యార్థుల ఫీజులను పెంచిన విద్యాశాఖ అధికారులకు మాత్రం ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో వారి ఫీజు దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. విద్యశాఖ నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్య సంవత్సరం ముగింపుకు ఇంకా 3 నేలలు సమయం ఉన్నప్పటికీ విద్యార్థుల పూర్తి ఫీజు చెల్లించాలని లేపోతే హాల్‌టికెట్స్ ఇవ్వమని విద్యార్థుల తల్లిదండ్రుల పై వత్తిడి చేయడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. విద్యశాఖ అధికారులు స్పందించి విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజు ఒత్తిడికి గురి చేస్తున్న యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జ్ అజయ్‌కుమార్, ఆర్లపూడి శీను, గంగాధర్, రాంబాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కీంల ప్రయివేటీకరణ ఆపాలి

- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-నాంపల్లి

కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, వీఓఏ, ఫీల్డ్ అసిస్టెంట్ తదితర పథకాలలో పనిచేస్తున్న వారిని కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలతో సీఐటీయూ ఆధ్వర్యంలో స్కీం వర్కర్లు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ స్కీంలలో పనిచేస్తున్న కోటి మందిపైగా కార్మికులలో అత్యధికంగా మహిళలు, బడుగు బలహీన వర్గాల వారు పనిచేస్తున్నారని తెలిపారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని, ఆశ, అంగన్వాడీ, వీవోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ ఉపాధ్యక్షురాలు ఎదుల్ల కవిత, ప్రధాన కార్యదర్శి రామావత్ సునీత, సభ్యులు కోరే లలిత, ఏదుల్ల సునీత, వీవో ఎలా సంఘం మండల అధ్యక్షురాలు ఎస్‌కే. సైదా బేగం, రజిత, రాధిక, సైదమ్మ మమత, తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ రూరల్ : స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ తాసిల్దార్ కార్యాలయం ముందు స్కీం వర్కర్లు నిరసన వ్యక్తం చేసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీము వర్గాల రక్షణ, హక్కుల పరిరక్షణ కోసం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ స్కీంలలో పనిచేసే కార్మికులు ఇందిరా, అనురాధ, పుష్పలత, అలివేలు, పద్మ, బిక్షపమ్మ తదితరులు పాల్గొన్నారు.



త్రిపురారం : త్రిపురారంలో శుక్రవారం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర నాయకులు ప్రమీల ఆధ్వర్యంలో వైద్యాధికారికి వినత పత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, జిల్లా నాయకులు భూలక్ష్మి ప్రేమలత, సీత, రోహిణి, అమీరా, సుజాత, రాణి ,రమాదేవి, వెంకటరమణ, తదితరులున్నారు.

దామరచర్ల : స్కీం వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో దామరచర్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దయానంద్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కరిమున్నిసా, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు మహేశ్వరి, జయమ్మ, ఐకేపీ నాయకులు నాగలక్ష్మి, శ్రీలక్ష్మీ , రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



హాలియా : కేంద్ర ప్రభుత్వం వివిధ స్కీంలో ఉన్న అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఏజెన్సీ ఇతర రంగాలను ప్రైవేటుపరం చేయాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని, తక్షణమే ఉపసంహరించుకొని రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాలియాలో ఆశా వర్కర్లతో నిరసన వ్యక్తపరుస్తూ హాలియా వైద్య అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 5వ తేదీన జరిగే చలో ఢిల్లీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ రాస్ నాయకులు ప్రమీల, జిల్లా నాయకులు భూలక్ష్మి, రామేశ్వరి, పార్వతి, ఇందిరమ్మ నాగేంద్ర, సువర్ణ, నాగరాణి, ఎల్లమ్మ తదితరులున్నారు.



మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయండి

- రెండవరోజు నిరాహార దీక్షలో దండెంపల్లి

సత్తయ్య

నవతెలంగాణ-నల్లగొండ



మిషన్ భగీరథలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మిషన్ భగీరథ ఎస్సీ కార్యాలయం ముందు రెండవ రోజు జరుగుతున్న రిలే నిరాహార దీక్షలను సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా గ్రామీణ నీటి సరఫరా విభాగంలో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న వీరిని మిషన్ భగీరథ అనే పేరు మార్పు చేశారు తప్ప వీళ్ళ జీవితాల్లో ఎలాంటి మార్పులు రాలేదన్నారు. అతి తక్కువ వేతనాలు ఇస్తూ నెలల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెల మొదటి తేదీన వేతనాలు చెల్లిస్తామని ఇచ్చిన హామీ నీటి మూటగానే మిగిలిందని ఆరోపించారు. ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించి అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు రవీంద్రకుమార్ పాల్గొని మద్దతు తెలిపారు. రెండవ రోజు నిరాహార దీక్షలో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్లకొండ శంకర్, ఉపాధ్యక్షులు సుంకరి సైదులు, ప్రచార కార్యదర్శి ఉయ్యాల మురళి, సహాయ కార్యదర్శి నామ సైదులు, గుర్రం వెంకటేష్ బెజవాడ మహేష్, అంబటి వేణు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

9న పాదయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్లగొండ

ఎన్‌హెచ్ 65 పావన గుండ్ల నుండి నల్లగొండ అద్దంకి బైపాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతూ పిట్టంపల్లి నుండి జిల్లా కలెక్టరేట్ వరకు సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో జనవరి 9న పాదయాత్ర, కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల పద్మ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని చంద్రగిరి విలాస్ కాలనీలో ఇంటింటి కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కట్టంగూర్, నార్కట్‌పల్లి, శాలిగౌరారం మండలాల పరిధిలోని సుమారు 20 గ్రామాల ప్రజలు నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి దూర భారం తగ్గడానికి ఉపయోగంగా జాతీయ రహదారి పావన గుండ్ల నుండి నల్లగొండ అద్దంకి బైపాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేయాలన్నారు. నల్లగొండ పట్టణ పరిధిలో అద్దంకి బైపాస్ నుండి బాధెగూడెం వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అనేక మార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, నకిరేకల్, నల్లగొండ రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు స్పందించి, జిల్లా కేంద్రానికి రావడానికి ఉపయోగకరంగా ఉన్న ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించి ప్రజల ప్రాణాలు కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను, ప్రజా ప్రతినిధులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ్మా, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఊట్కూరు రెడ్డి, చంద్రయ్య, మధు, వెంకటేశం, నరేష్, యాదయ్య ,తదితరులు పాల్గొన్నారు.



పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా

- అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే భాస్కరరావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణాన్ని సుందరవణంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. పట్టణంలోని 6 వ వార్డు ఇందిరమ్మ కాలనీ పరిధిలో ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ శాఖల ద్వారా మంజూరైన రూ.1 కోటి 50 లక్షల రూపాయల నిధుల వ్యయంతో నార్కెట్‌పల్లి- అద్దంకి బైపాస్ నుండి ఇందిరమ్మ కాలనీ ఎన్ఎస్పీ కాలువ బ్రిడ్జి వరకు 1 కిలోమిటర్ మేర బీటీ డబుల్ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు డ్రయినేజీ ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని వీధులలో వీధిలైట్లు ఏర్పాటు చేసి సుందరంగా మారుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మెన్ కుర్ర కోటేశ్వరరావు, కమిషనర్ రవీంద్రసాగర్, కౌన్సిలర్ సాదినేని ప్రవంతి శ్రీనివాసరావు, డీ.సాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వంద పడకల ఆస్పత్రి పనుల పరిశీలన

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల వైద్యశాల నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లబోతు భాస్కరరావుతో కలిసి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్‌ను అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రూ.32 కోట్లతో నిర్మిస్తున్న ఆస్పత్రిని త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఆయన వెంట మునిసిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

తెలంగాణలో వ్యవసాయం పండుగ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడిగా రైతుబంధు వ్యవసాయ రంగానికి 24 గంటలు ఉచిత విద్యుత్తు అందించడంతో వ్యవసాయం పండుగగా సాగుతుందని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలో జరుగుతున్న గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ వ్యవస్థ వర్క్‌షాప్‌లో శుక్రవారం రెండవ రోజు ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా అందిస్తున్న నిధులతో గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పిస్తూనే వ్యవసాయ రంగానికి ఉపయోగపడే విధంగా కల్లాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కల్లాలకు నిర్మాణాలకు బిల్లులు చెల్లించకుండా నిలిపివేశారని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. రైతులకు అండగా ఉండే విధంగా రైతు బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని చెప్పారు. రైతులకు అందుబాటులో విత్తనాలు ఎరువులు అందించడంతోపాటు రైతుల సమస్యలు చర్చించుకునేందుకు, సత్వరం పరిష్కార దిశగా వ్యవసాయ అధికారులతో రైతులు సమన్వయం సమావేశాలు పథకాల అమలు కోసం రైతు వేదిక ల నిర్మాణాన్ని చేపట్టిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనం వైకుంఠధామం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసిందని వివరించారు. తెలంగాణలో ప్రతి పైసా ప్రజల కోసం అన్ని వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు.

స్త్రీనిధి బకాయిలు వెంటనే చెల్లించాలి

ఆలేరు మండలం శారాజపేట గ్రామానికి చెందిన దూడల యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని శుక్రవారం ఆలేరు శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించి చిత్రమటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య, ఉప సర్పంచ్ కంతి మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్ ,వార్డు సభ్యులు దూడల శ్రీధర్ ,పార్టీ సీనియర్ నాయకులు అశోక్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



మహేందర్ రెడ్డి కి సన్మానం

నవతెలంగాణ- ఆలేరు రూరల్

ఆలేరు మండలం మందనపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కెవి రాష్ట్ర అధ్యక్షులు పంగ కిషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డిని శుక్రవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పండరి , బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుంచు మహేందర్, మాజీ పాల సెంటర్ చైర్మెన్ నారి వీరస్వామి ,నాయకులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



పోషకాహార విలువలపై అవగాహన పెంచాలి

నవతెలంగాణ -బీబీనగర్

పోషకాహార విలువల ప్రాముఖ్యతపై గర్భిణీ స్త్రీల,కు బాలింతలకు అవగాహన పెంచాలని అని జిల్లా కలెక్టర్ పమేలసత్పత్తి అధికారులకు సూచించారు, శుక్రవారం బిబినగర్ మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో ని అంగన్వాడి కేంద్రాన్ని లో నిర్వహించిన శుక్రవారం సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ శిశువుకు మొదటి వెయ్యి రోజులు ప్రాముఖ్యం అయినవని బిడ్డ యొక్క మెదడు అభివృద్ధి వేగంగా ఉంటుందని కాబట్టి పోషకాహార లోపానికి గురికాకుండా తల్లి పోషకాహారం తీసుకోవాలని తెలిపారు, ఇందుకోసం 185 ఐరన్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని తద్వారా రక్తహీనతను అరికట్టవచ్చని తెలిపారు, టిటి ఇంజక్షన్లు తీసుకొని ఏ ఎస్ సీ పరీక్షలు చేయించుకోవడం వలన కడుపులో బిడ్డ పెరుగుదలను తెలుసుకొని లోపాలను గుర్తించవచ్చని అన్నారు, శిశువు పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించడం వలన బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెరిగి వ్యాధుల నుండి రక్షణ కలుగుతుందని పేర్కొన్నారు, ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రం పట్టించాలని తెలిపారు, పోషకాహార లోపం తగ్గించడం కొరకు ప్రతి తల్లి తన బిడ్డ బరువు స్థితి తెలుసుకొని పర్యవేక్షణతో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు, రక్తహీనత తగ్గించడం కొరకు ప్రతి తల్లి ఆకుకూరను ప్రతిరోజు భోజనంలో చేర్చుకోవాలని ప్రతి ఇంటి పేరట తోటలను పెంచుకోవడం వలన అనేక హానికరం రసాయన కల్తీ ఉండదని తెలిపారు, ఆహారంతో పాటు చేతులను శుభ్రపరచుకోవాలని మూత ఉంచిన నీటిని మాత్రమే తాగడం వలన అనేక వ్యాధులను నివారించవచ్చును తెలిపారు, గర్భిణీ స్త్రీలు సాధారణ డెలివరీ కోసం ప్రయత్నించాలని అందుకోసం ప్రతిరోజు నడవడం, డాక్టర్ సలహా మేరకు వ్యాయామాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపిఓ స్వరాజ్యం, సూపర్వైజర్ లలిత, వైదేహి, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్, ఆశ లు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పును త్వరగా పూర్తి చేయాలి

నవ తెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో చేపట్టిన రోడ్డు వెడల్పు పనులను త్వరగా పూర్తి చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు చేపట్టకుండా డివైడర్ పనులు చేపట్టడంతో రోడ్డు ఇరుకుగా మారి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. డివైడర్ కాంట్రాక్టర్ రోడ్డుపై పోసిన కంకర, మట్టిని తొలగించకపోవడంతో విపరీతమైన దుమ్ము లేచి కళ్లలో పడుతుండటంతో విద్యార్థులు, దుకాణదారులు, వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. రోడ్డు వెడల్పులో ఇండ్లు కోల్పోతున్న వారికి త్వరగా నష్టపరిహారం చెల్లించాలని, ప్రజల ఇబ్బందులు తొలగేలా రోడ్డువిస్తరణ పనులను ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. సుందరయ్య కాలనీలోని పలు బజార్లలో మంజూరైన సీసీ రోడ్లు, మురికి కాల్వల పనులను త్వరగా చేపట్టి పూర్తి చేసేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కోరారు.

గొంగిడి మహేందర్ రెడ్డి కి సన్మానం

నవ తెలంగాణ -ఆలేరు టౌన్



ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసి బి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని శుక్రవారం పురపాలక సంఘంలోని బహదూర్ పేట చెందిన టిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కు %శీ%డే సంపత్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కుల వెంకటేష్,వార్డు కౌన్సిలర్ రాయపురం నరసింహులు, పిఏసిఎస్ డైరెక్టర్ కూల సిద్ధులు, వస్పరి శివకుమార్, ఎల్లయ్య, రాయపురం శేఖర్, మహేందర్, పసుపరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

జాంబవసేన కమిటీ అధ్యక్షుడిగా రవీందర్

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామ జాంబవసేన నూతన కమిటీ ని శుక్రవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా నకరికంటి రవీందర్, కార్యదర్శి గా నకరికంటి(బర్ల) గణేష్ ఏకగ్రీవ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తలారి లింగస్వామి, కాట్రేగు సంజీవ, కందాల దేవేందర్, కాట్రెగు సుభాష్, కాట్రేగు నాగరాజు, కందాల మహేష్, కందాల రాజేష్ లు పాల్గొన్నారు.

రెండవ బ్యాచ్ ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం

నవ తెలంగాణ -భువనగిరి రూరల్



రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ, బెంగళూరు వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు మొదలైన రెండవ బ్యాచ్ శిక్షణ ప్రారంభ కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి కే నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి శాస్త్రవేత్తల అవసరం చాలా ఉన్నదని, అందుకు భవిష్య తరాలైన విద్యార్థులు శాస్త్రవేత్తలు గా మారేలా ఉపాధ్యాయులు బోధించాలన్నారు. ఈ కాలం లో విద్యార్థులు డాక్టర్ , ఇంజనీర్ కోర్సులను ఎక్కువగా తీసుకుంటున్నారని, శాస్త్రవేత్తలు గా మారడానికి, ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శనం చేయాలని సూచించారు. అనంతరం జిల్లా ఇంటర్మీడియేట్ అధికారిణి రమణి మాట్లాడుతూ ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు జూనియర్ కళాశాల అధ్యాపకులకు కూడా ఎంతో ఉపయోగం ఉంటున్నదని, విద్యార్థులకు ప్రయోగాలు చేయించడంలో ఈ శిక్షణ ఉపయోగపడుతున్నదన్నారు. ఈ కార్యక్రమం లో 200 మంది జిల్లా ప్రాథమిక , ఉన్నత పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రాలలో ఎక్స్పిరెన్షియల్ పద్ధతిలో కొన్ని కఠిన అంశాలను విద్యార్థులకు అర్థం అయ్యేలా ఎలా బోధించాలో నేర్చుకున్నారు. ఈ కార్యక్రములో రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ, బెంగళూరు నుంచి జయ తీర్థ రావ్ , రిసోర్స్ పర్సన్ లు పద్మ ప్రభ, పీర్జావలి, కరీమ, సెక్టోరల్ అధికారి శ్రీనివాస్ , జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల వాతావరణం వొచ్చింది



- ప్రభుత్వ పథకాలు వివరిస్తూ ప్రజల వెంటే ఉండాలి
- బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ-మోత్కూరు

రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం వచ్చిందని, వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజల వెంటే ఉండాలని బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. ఈనెల 8న అడ్డగూడూరు మండలం చౌళ్లరామారంలో మంత్రులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ సాయిచంద్ పర్యటన విజయవంతం కోసం శుక్రవారం మోత్కూరులో మండలస్థాయి ముఖ్య కార్యకర్తలు, నాయకులు, గ్రామశాఖల అధ్యక్షులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ విధానాలు, ఆలోచనలతోనే అన్ని వర్గాల ప్రజలు, రైతులు సంక్షేమ పథకాలతో లబ్ధిపొందుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే సీఎం కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇచ్చారని, ఇన్నేండ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న పాలకులు దేశ రైతాంగానికి 24 గంటల కరెంట్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రైతుల కళ్లాల కోసం కోసం ఖర్చు చేసిన రూ.150 కోట్లు తిరిగి చెల్లించాలని ఆదేశించిన కేంద్రం రైతుల పట్లకక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. బీజేపీ మతోన్మాదం, హిందుత్వంతో సమాజాన్ని దెబ్బకొట్టిలబ్ధిపొందాలని చూస్తుందని, ప్రజలు వాటన్నింటిని గమనిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అనేకసంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అలాంటి పథకాలేవీ బీజేపీ అధికారంలో ఉన్న 19 రాష్ట్రాల్లో అమలు కావడం లేదని, ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా తెలంగాణ తరహా పథకాలు, కేసీఆర్ విధానాలను కోరుకుంటున్నారని, బీఆర్ఎస్ ఏర్పాటుతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుండటంతో బీజేపీ పెద్దలుబీఆర్ఎస్ ఎదగకుండా కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. . తుంగతుర్తిలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ కోసం 50 ఇళ్లకు ఒక టీం లీడర్ పని చేస్తున్నారని, మండలంలో 5 వేల మెజార్టీ తగ్గకుండా వారంతా సమన్వయంతో మరింత సమర్థవంతంగా చేయాలని కోరారు. చౌళ్లరామారంలో రూ.11 కోట్లతో 15వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించిన గోదాంలను ప్రారంభించేందుకు ఈనెల 8న ఉదయం 10 గంటలకు మంత్రులు వస్తున్నారని, మంత్రులపర్యటనను విజయవంతం చేసేందుకు ప్రతి గ్రామం నుంచి వంద మంది కార్యకర్తలకు తగ్గకుండా హాజరుకావాలని కోరారు. బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మార్కెట్ మాజీ చైర్మన్ టి.మేఘారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాంపాక నాగయ్య, మహిళా మండల, పట్టణఅధ్యక్షురాళ్లు మల్లం అనిత, కట్టా ఇంద్రజ్యోతి, ఎస్సీ సెల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు చెడిపెల్లి రఘుపతి, మండల అధ్యక్షుడు చుక్క వెంకన్న, కౌన్సిలర్లు మలిపెద్ది రజిత, వనం స్వామి, కూరెళ్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

గోపాలమిత్రల సంఘం మండల కమిటీ ఎన్నిక

మోత్కూరు : గోపాలమిత్రల సంఘం మోత్కూరు మండల నూతన కమిటీని శుక్రవారం మోత్కూరులో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా గోవింద్, గుండాల నర్సింహ, బర్మ రామచంద్రు, అధ్యక్షునిగా పోలెపాక రాములు, ఉపాధ్యక్షునిగా కంకాల మల్లేష్, ప్రధానకార్యదర్శిగా రేగు బాలరాజు, సహాయ కార్యదర్శిగా ఆలేటిబాలరాజు, కోశాధికారిగా బండి కొమురయ్య, ప్రచార కార్యదర్శిగా మెండె సతీష్, కార్యవర్గ సభ్యులుగా దొండ శ్రీను, కుమారస్వామి, కె.బాలనర్సింహ, ఖాదర్, శ్రీను, బండారి సురేష్, ఎరుకలి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

గీత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

నవ తెలంగాణ -ఆలేరు టౌన్



కల గీత కార్మికులు అని రంగాలలో వృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చేయంతో కృషి చేస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి విరసన శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హైదరాబాదులోని మంత్రి నివాసం వద్ద శుక్రవారం గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఘనగాని శంకర్ గౌడ్ తో కలిసి నూతన సంవత్సర 2023 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్ గీత పారిశ్రామిక కార్మికులు రోజువారి వృత్తిలో భాగంగా పనిచేస్తున్న క్రమంలో ప్రమాదాలు చోటు చేసుకుంటూ మృత్యువాత పడుతున్నారని, అంగవైకల్యం చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ ఐక్య సాధన సమితి మహిళా సంఘం అధ్యక్షురాలు విజయ రాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇందిరా రాని,జిల్లా ఉపాధ్యక్షులు మొరిగాడి బాలరాజు గౌడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఘనగాని రాము గౌడ్,జిల్లా కార్యదర్శి సీసా . సత్తయ్య గౌడు, బబ్బురి బిక్షపతి, పంజాల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎరుకలి కులస్తుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ -రామన్నపేట

రాష్ట్రంలో ఉన్న ఎరుకలి కులస్తుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి పరిష్కరించాలని జై ఏకలవ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుతాడి కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని ఎన్నారం గ్రామంలో శుక్రవారం జై ఏకలవ్య సంఘం సమావేశం గ్రామశాఖ అధ్యక్షులు బండమీద రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరుకలి సమస్యలపై అందరిని ఏకం చేసి పోరాడతానని అన్నారు. గ్రామంలో ఏకలవ్య విగ్రహం ఏర్పాటుకు తాను విగ్రహం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంపల్లి నరసింహ, ఉపాధ్యక్షుడు పాపయ్య, కార్యదర్శి రాగపురం పోచయ్య, బండమీది మల్లేష్, బండమీది సుధాకర్, లింగాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మించాలని నిరసన ర్యాలీ

నవతెలంగాణ -రామన్నపేట

మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం నుండి అలీ సహాబ్ గుట్ట వరకు కురుమ సంఘము నుండి చిట్యాల బోనగిరి ఆర్ అండ్ బి రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మిర్యాల మల్లేష్ మాట్లాడుతూ ఈ రోడ్డులో నడక అసాధ్యంగా మారిందని, కనీసం మంచినీటి ఆటోలు కూడా ఆ వీధిలో నడవలేకపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోటకూర అంజయ్య, మోటే మహేష్, బాసాని రాజు, మోటే క్రాంతి, గాదె హరికృష్ణ, చిత్రకంటి భాద్రీనాథ్, గాదె నరేష్, వార్డు ప్రజలు ఎండీ రహీమ్, ఎమ్మె అంజమ్మ, మోటే నర్సమ్మ, నామనంది అనిత, స్వరూప, ఎగ్గె ప్రభావతి, మామిండ్ల రామనర్సమ్మ, జమ్మి ఐలమ్మ, నోముల పద్మ, మోటె లక్ష్మమ్మ, బర్ల పద్మ, కామిటీగారి సోని, ఎన్ఎస్యుఐ నాయకులు గురుకు ప్రదీప్, మేడి ఉమేష్, నీలా విజయ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల కార్యదర్శిగా భాస్కర్

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శిగా మిట్టపల్లి భాస్కర్‌ను ఎన్నుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు దూసర రాఘవేంద్ర నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

యువ మోర్చా మండల అధ్యక్షుడిగా సతీష్ ఎన్నిక

ఆలేరురూరల్ : ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన మిట్టపల్లి సతీష్ యువ మోర్చా మండల అధ్యక్షుడిగా శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ గ్రామాలలోని సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు.

బుచ్చిరెడ్డికి తెలుగు తేజం జాతీయ పురస్కారం

నవతెలంగాణ-చండూర్

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చండూరులో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి సాహిత్య రంగంలో చేస్తున్న సేవలకుగాను తెలుగు తేజం జాతీయ విశిష్ట సేవా పురస్కారానికి ఎంపికైనట్టు పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8న చిట్యాలలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో 4వ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖ కవి, రచయిత ఏనుగు నరసింహారెడ్డి, విమలక్క తదితర ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఈ పురస్కారం అందజేయ నున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ తక్షణమే సస్పెండ్ చేయాలని

నవతెలంగాణ-దామరచర్ల



విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న దామరచర్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాలని కోరుతూ మిర్యాలగూడ ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ డీఈవో కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఆకారం నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినులను ఆసభ్య పదజాలంతో దూషిస్తుండడంతో పాటు, పాఠశాలలో మత ప్రచారం చేస్తూ పూలు పెట్టుకొని వస్తున్న విద్యార్థులను అసభ్యకరమైన పదాలతో బూతులు తిడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. ఎవరికైనా చెప్పినచో జరగబోయే ప్రాక్టికల్ ఎగ్జామ్స్‌లో ఫెయిల్ చేస్తామని బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. ప్రిన్సిపాల్ పై పలు మార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని, తక్షణమే విచారణ జరిపించి ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యా అధికారుల కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్, జిల్లా కమిటీ సభ్యులు జగన్ నాయక్, ఎస్‌ఎఫ్‌ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, ఎస్‌ఎఫ్‌ఐ టౌన్ నాయకులు సుమన్ , తరుణ్, ఉపేందర్, ఆకాష్ పాల్గొన్నారు.

వృత్తి వ్యాపార లైసెన్స్ తీసుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ పట్టణంలోని వ్యాపారస్తులు వృత్తి వ్యాపార లైసెన్స్ విధిగా తీసుకొని, పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య కోరారు. శుక్రవారం పట్టణంలోని వివిధ వ్యాపారస్తుల నుండి లైసెన్సులు తీసుకునే విధంగా ఏర్పాటు చేశారు. 2022- 2023 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి వ్యాపారస్తుల దగ్గరకు వచ్చిన మున్సిపల్ సిబ్బందికి సహకరించి విధిగా లైసెన్సులు తీసుకోవాలన్నారు. వీరి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ జాఫర్ అలీ, మున్సిపల్ సిబ్బంది కవిత, రవికుమార్, తదితరులున్నారు.

బీఎస్పీ నాయకుల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-మర్రిగూడ

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మునుగోడు పర్యటన సందర్భంగా శుక్రవారం మర్రిగూడ మండల బీఎస్పీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో బీఎస్పీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లేటి రవీందర్, మండల అధ్యక్షులు గిరి నరసింహ, బీఎస్పీ కార్యకర్తలు ఉన్నారు.

అంగనివాడీ కేంద్రాల్లోనే నాణ్యమైన పౌష్టికాహారం

నవతెలంగాణ-పెద్దవూర

అంగన్‌వాడీ కేంద్రాలో ప్రభుత్వం ఎంతో నాణ్యమైన పోషకాహారం అందిస్తోందని చాలకుర్తి సెక్టార్ ఐసీడీస్ సూపర్ వైజర్ గౌసియా అన్నారు. శుక్రవారం మండలంలోని కుంకుడు చెట్టు తాండలో అంగనివాడి కేంద్రంను పరిశీలించారు. ఈసందర్భంగా రికార్డులు పరిశీలించి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలు నేడు అభివృద్ధి పథంలో ఉన్నాయన్నారు. నాణ్యమైన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగనివాడి టీచర్ శారదా, ఆయా ఉన్నారు.

వెల్మకన్నె నర్సరీ ప్లాంట్‌ను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని వెల్మకన్నె గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నర్సరీ ప్లాంట్‌ను శుక్రవారం ఎంపీడీవో జానయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ ప్లాంట్లలో నూతన మొక్కలను పెంచి హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కుమార్ తదితరులున్నారు.

ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌కి స్వాగతం పలికిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-మర్రిగూడ



బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ నాయక్ శుక్రవారం మర్రిగూడ మండలం ఖుదాబక్షపల్లి గ్రామంలో మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజుగౌడ్ ఇంటికి మర్యాద పూర్వకంగా రావడంతో మాజీ ఎంపీపీ ఆయనకు స్వాగతం పలికి, పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖుదాబక్షపల్లి వార్డు మెంబరు ఎండీ.జావిద్, బుర్కలి యాదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో గ్రామాలు

- ఎమ్మెల్యే నోముల భగత్

నవతెలంగాణ-పెద్దవూర



బీఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోమటికుంట తండా, ఉట్లపల్లి, గేమ్యానాయక్ తాండ, పోతునూరు, పినవూర గ్రామాల్లో కోటి రూపాయలు వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి గడపడపకు అందుతున్నాయన్నారు. ఎంసీ కోటిరెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజలంతా కేసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల వైపే చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ ఛైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కరనే బ్రహ్మానందరెడ్డి, వాసుదేవుల సత్యనారాయణరెడ్డి, దేవసాని శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బషీర్, యూత్ నాయకులు మెండే సైదులు, శ్రీకర్‌బాబు, సర్పంచులు జాటావత్ శంకర్‌నాయక్, కసిరెడ్డి అనిత మేఘశ్యామరెడ్డి, తొడిమ అరుణ వల్లపురెడ్డి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం గ్రామ స్వరాజ్యానికి మూల స్తంభాలైన గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ అన్నారు. శుక్రవారం నల్లగొండలో డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కొండేటి మల్లయ్య, పున్నకైలాస్ నేత, తండు సైదులు గౌడ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం నుంచి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఇవ్వకుండా పక్కదారి పట్టిస్తుందని విమర్శించారు. దీంతో గ్రామపంచాయతీలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ఈ నెల 9న ఇంద్ర పార్క్ వద్ద చేపట్టనున్న మహాధర్నాలో పార్టీలకతీతంగా సర్పంచులు, ఎంపీటీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్, నాయకులు అల్లి సుభాష్ యాదవ్, పుట్టకోటయ్య, చర్లపల్లి గౌతమ్, ఇంతియాజ్ అలీ, మహేందర్, శివ, రాజు, మధు, జలంధర్ రెడ్డి, కోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-డిండి

స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ గుండ్లపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా సాంస్కృతిక కన్వీనర్ గిరి యాదయ్య చేతుల మీదుగా టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సరం 2023 క్యాలెండర్, డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సంఘం అహర్నిశలు అలుపెలు గాని పోరాటాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి.రామారావు, ఉపాధ్యక్షులు యం.సుజాత, ప్రధానకార్యదర్శి నారోజు పవన్, కోశాధికారి వి.శ్రీనయ్య, మహిళ కన్వీనర్ ఉషారాణి, నాయకులు వీరబాబు, కమల పాఠశాల ఎస్‌ఓ. లక్ష్మి ఉపాధ్యాయులు అబ్జాల్ బియా భాని, శకుంతల, నాగమణి, ధనలక్ష్మి, కావేరి, ప్రేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

గ్రామ పంచాయతీలకు నిధులు వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ప్రజాపంద ఆధ్వర్యంలో ఏవో శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు కేంద్రం నుండి విడుదలైన నిధులను దొడ్డిదారిలో దారి మళ్లించి రాష్ట్ర ప్రభుత్వం వారి అవసరాల కోసం ఉపయోగించుకొని నేడు గ్రామపంచాయతీలు అభివృద్ధికి నోచుకోకుండా అడ్డుపడి గ్రామ సర్పంచులకు ఎలాంటి అధికారాలు లేకుండా చేసి రాష్ట్ర ప్రభుత్వం వాళ్ల జీవితాలతో ఆడుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్యూ రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, ఇఫ్టు జిల్లా కన్వీనర్ రామోజీ, పీడీఎస్యూ జిల్లా అధ్యక్షులు సింహాద్రి, జయమ్మ,గులాం, అనిల్, రాజేష్, రమేష్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దార్థ పాఠశాల చైర్మెన్‌ను అరెస్టు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో ఉన్న సిద్దార్ధ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో వెట్టిచాకిరి చేపిస్తున్న సిద్దార్థ పాఠశాల చైర్మెన్ మర్రు హనుమంతరావును బాలకార్మిక నిర్మూలన చట్టం కింద కేసు నమోదు చేసి సిద్దార్ధ పాఠశాలను సీజ్ చేసి రద్దు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు విద్యాశాఖ ఉన్నతాధికారులను కోరారు. శుక్రవారం స్థానిక పాఠశాల ఎదుట నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. సిద్దార్థ పాఠశాల చైర్మెన్ హనుమంతరావు అరాచకాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. ఉదయం విద్యార్థులు నిద్ర లేవకముందే వారిని పాఠశాల రేకులు ఎక్కించి బూతు మాటలు మాట్లాడుతూ రేకులపై ఉన్న చెత్తను పూర్తిగా శుభ్రం చేయాలని విద్యార్థులను భయబ్రాంతులకు గురి చేసి దొర పోకడలు ప్రదర్శిస్తూ విద్యార్థులతో పని చేయించడం జరిగిందని విమర్శించారు. సిద్దార్థ పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలనీ పాఠశాల చైర్మన్ మర్రు హనుమంతురావు పై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలనీ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్ వర్మ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వీరబోయిన లింగయ్యయాదవ్, టీవీవీ జిల్లా అధ్యక్షులు గుండాల సందీప్, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, ఆర్‌వీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు బంటు సందీప్, టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కోల కర్ణాకర్, జనసేవ సమితి అధ్యక్షులు తగుళ్ల జనార్ధన్ యాదవ్, గిరిజన శక్తి జిల్లా అధ్యక్షులు దరావత్ వెంకటేష్ నాయక్, ఆర్‌వీఎస్‌పీ జిల్లా అధ్యక్షులు చామకూరి, మహేందర్, విద్యార్థి జనసమితి నాయకులు నవీన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణ సార్ మరణం తీరనిలోటు

నవ తెలంగాణ-సూర్యాపేట



జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న సెక్టోరియల్ ఆఫీసర్ కందిబండ శ్రవణ్ కుమార్ తండ్రి రిటైర్డ్ ఉపాధ్యాయులు కందిబండ లక్ష్మీనారాయణ సార్ మరణం తీరని లోటు అని జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు గోపారపు రాజు, బచ్చు పురుషోత్తములు అన్నారు. శుక్రవారం స్థానిక మమత బ్లాంకెట్ హాల్లో రిటైర్డ్ ఉపాధ్యాయులు కందిబండ లక్ష్మీనారాయణ సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారు మాట్లాడారు. వారి ఇద్దరి కుమారులు కూడా ఉపాధ్యాయ వృత్తిని ఎన్నుకొని ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పుతూ తండ్రి బాటలోనే పయనిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు బచ్చు శ్రీనివాస్, కుటుంబ సభ్యులు వజ్రమ్మ, కంది బండ రవికుమార్, రాజేశ్వరి ,తదితరులు పాల్గొన్నారు.

కోదాడ మున్సిపాలిటీ ముట్టడించిన కార్మికుల బంధువులు

- కౌన్సిలర్ ఇంటి పై దాడి హేయమైన చర్య
- 70 మంది కార్మికుల ఐదు నెలల జీతాలకు తీర్మానం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని మున్సిపాలిటీని 70 మంది కార్మికులకు సంబంధించిన బంధువులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ముట్టడించి ఆందోళన చేశారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. 70 మంది కార్మికులు ఐదు నెలలకు సంబంధించిన జీతాలను చెల్లించే విధంగా తీర్మానం చేశారు. విషయం తెలుసుకున్న 70 మంది కార్మికుల బంధువులు ఎమ్మార్పీఎస్ నాయకులు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కార్మికులకు న్యాయం చేయాలని ఆందోళన చేశారు. దీంతో ఒకింత ఉద్రిక్తత దారితీసింది. అనంతరం ఆయా వార్డు కౌన్సిలర్లను ప్రశ్నించారు. అంతేకాకుండా కార్మికుల నియమాకాన్ని కోర్టులో వేసి ఉద్యోగాలు రాకుండా చేశాడని అనుమానం తోటి కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు ఇంటిపై దాడి చేశారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు.

సహచర కౌన్సిలర్ ఇంటిపై దాడి అమానుషం

మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ

మునిసిపాలిటీ లో కాంట్రాక్ట్ పద్ధతిపై నియమించబడిన 70 మంది పారిశుధ్య కార్మికులకు, వారు పనిచేసిన కాలంకు జీతాలు చెల్లించాలనే మంచి ఉద్దేశ్యంతో శుక్రవారం కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని, ఆ తీర్మాణం ఎలా అయినా అయిపోతుంది అని తెలిసి కూడా, అమాయకులైన కార్మికులను కొంత మంది తమ రాజకీయ లబ్ది కోసం, వారికి నిజం చెప్పకుండా ధర్నా పేరుతో మునిసిపాలిటీకి తీసుకువచ్చి, చైర్ పర్సన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయించడం చాలా విడ్డురంగా ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కాంట్రాక్టర్ ను నియమించడం వలన 5 నెలలుగా కార్మికులకు జీతాలు ఇవ్వడం కుదర లేదని, దీనిపై సహచర కౌన్సిలర్ బత్తిని హనుమంతరావు కోర్ట్‌ను ఆశ్రయించగా, హైకోర్టు వారి ఆదేశానుసారం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం టెండర్ రద్దు చేసి, తదుపరి కార్మికుల కు పనిచేసిన కాలంకు జీతాలు ఇవ్వడానికి కౌన్సిల్ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అతను కోర్టును ఆశ్రయించడం వల్లనే, రాబోయే రోజులకు సరైన పద్ధతిలో కార్మికులను నియమించుకునేందుకు దారి క్లియర్ అయింది. ఈ విషయాన్ని అర్థం చేసుకోకుండా రాజకీయ లబ్ది కోసం కొందరి సూచనలతో అమాయకులైన కార్మికుల తో బత్తిని హనుమంతరావు ఇంటిపై దాడి చేయించడం చాలా అమానుషం.ఎంతో ప్రశాంతంగా ఉండే పట్టణంలో రాజకీయ లబ్ది కోసం ప్రజా ప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేయడం, ప్రజలను తప్పుదోవ పట్టించడం చాలా హేయమైన చర్య అన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చివ్వెంల

టీఎస్‌పీఆర్టీయు మండల శాఖ ఆధ్వర్యంలో 2023క్యాలెండర్‌ను మండలకేంద్రంలోని ఎమ్మార్వీ కార్యాలయంలో శుక్రవారం ఎంఈఓ గోపాల్‌రావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిరామలింగారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, శివశంకర్,చొక్కారావు, జిల్లా బాధ్యులు సత్యనారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సౌజన్య, దేగల కృష్ణ, మండల అధ్యక్షుడు షేక్ బషీర్, మండల ప్రధాన కార్యదర్శి బండారు చంద్రారెడ్డి, రామయ్య, రవీందర్, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, మురళి, కవిత, మాధవి, సాజిత్ , శ్రీను, శ్రీనివాస్, రేణుక,రజిత, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పరిధిలోని సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

నూతనంగా ఏర్పడిన తిరుమలగిరి మున్సిపాలిటీలో సమస్యలు కుప్పలుకుప్పలుగా పేరుకుపోయాయని, వెంటనే వాటిని పరిష్కరించాలని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎలిసోజ్ నరేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ సమస్యలపై కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో అన్ని వార్డులలో మురికి కాలువల నిర్మాణం లేకపోవడం వల్ల వీధులు బురదగా, అపరిశుభ్రంగా ఉండడం వల్ల ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. కావున వెంటనే నూతన మురికి కాలువలు,సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్, ఫస్ట్ వార్డ్ కౌన్సిలర్ గుగులోతుభాస్కర్, కాంగ్రెస్ జిల్లాకార్యదర్శి గంటా అమరేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వంగాల దానయ్య, మైనార్టీ సెల్ మండల నాయకులు మహమ్మద్ ఆఫీస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కందుకూరి విశ్వేశ్వర్, నాయకులు కన్నబోయిన మల్లయ్య, లోడే సాయి, దొంతరబోయిన నర్సింహ, పాలబిందెల రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు బొండ్ల వంశీ, కొత్తపల్లి ఉపేందర్, వరుకుప్పల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ఫాం సాగుపై అవగాహన

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని మాచారం గ్రామ రైతులకు శుక్రవారం ఆయిల్ ఫాం సాగుపై సూర్యాపేట డివిజన్ ఉద్యానవన అధికారి కన్న జగన్ అవగాహన కల్పించారు. నమ్మకమైన నీటి వసతి, ఎర్ర గరప, ఇసుక నేలలు, నీరు నిలవని నల్ల రేగడి నేలల్లో కూడా బిందు సేద్యంతో ఆయిల్ ఫాం సాగు చేసుకోవచ్చని తెలిపారు. బిందు సేద్య పరికరాలు రాయితీ క్యాటగిరిని బట్టి 80 శాతం నుండి 100 శాతం వరకు రాయితీ కలదని తెలిపారు. నాలుగు సంవత్సరాల పాటు యాజమాన్య చర్యల కొరకు మరియు అంతర పంటలు సాగు చేసుకున్నందుకు సంవత్సరానికి ఎకరానికి 4200 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఇవ్వబడుతుందని, ఆసక్తి కలిగిన రైతులు ఉద్యాన అధికారులను లేదా పతంజలి ఆయిల్ ఫాం కంపెనీ ప్రతినిధులను గాని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ ఫాం కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, ప్రీమియర్ డ్రిప్పు కంపెనీ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ జగదీష్, రైతులు ముదిరెడ్డి వెంకటరెడ్డి గారు,అనిరెడ్డి దుర్గా రెడ్డి గారు,కేశగాని శ్రీను, బొల్లం పెద్ద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ మండల అధ్యక్షులుగా ఈదుల యాదగిరి

నవతెలంగాణ-నాగారం

బహుజన సమాజ్ పార్టీ నాగారం మండల పార్టీ అధ్యక్షులుగా ఈదుల యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బహుజన సమాజ్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులు చింతకుంట్ల చింతయ్య తెలిపారు. మండల ఉపాధ్యక్షులుగా సుంకర వీరన్న, మండల ప్రధాన కార్యదర్శిగా మల్లెపాక ఎలేందర్, కోశాధికారిగా రింగు శేకర్, కార్యదర్శిగా మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు కమటం శోభ, మండల నాయకులు ఎర్ర రాంబాబు, ఎర్ర యాకోబు, ప్రదీప్, బాలరాజు, మహేష్, సందీప్, సైదులు, సురేష్, నాగేష్, బాలు, చింటూ, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయు క్యాలెండర్ అవిష్కరణ

నవతెలంగాణ-మునగాల

పీఆర్టీయు వాల్ క్యాలెండర్, టేబుల్ క్యా లెండర్‌ను శుక్రవారం సంఘం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాసాని నాగేశ్వరావు, మధుబాబు ఆవిష్క రించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ , పిఏసీఎస్ చైర్మెన్ కందిబండ సత్య నారాయణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశం, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయి ఈ శ్వరి, సంఘం జిల్లా మాజీ ప్రధాన కార్య దర్శి పప్పుల వీరబాబు, నడిగూడెం మండల శాఖ ప్రధాన కార్యదర్శి బానోతు నాగేశ్వరావు, సీనియర్ నాయకులు సామినేని శ్రీనివాసరావు, పందిరి రవీందర్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు రవి పాల్గొన్నారు.

టీఎస్‌జేఏ వార్షికోత్సవ కరపత్రాలు విడుదల

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 24 వ తేదీన నిర్వహించబోయే తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ మొదటి వార్షికోత్సవ బ్రోచర్లను డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్ శుక్రవారం స్థానిక వజ్ర రైజ్ ఇండస్ట్రీలో ఆవిష్కరించారు. అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కందుకూరి యాదగిరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధూపాటి శ్యాంబాబు, రాష్ట్ర ప్రచార సహాయ కార్యదర్శి దుర్గం బాలు పాల్గొన్నారు.

ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలి

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలు వెంటనే చేపట్టాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆ సంఘం జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షులు ఎం దామోదర్ అధ్యక్షత నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. రాష్ట్రంలో అనేక పాఠశాలలో సబ్జెక్టులకు టీచర్లు లేకపోవడం వలన విద్యార్థులు అనేక విధాలుగా నష్టపోతున్నారని, వెంటనే ప్రభుత్వం ఉపాధ్యాయుల ప్రమోషన్లు ఇచ్చి, బదిలీలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో సర్వీస్ పర్సన్లను నియమించాలని, పార్ట్ టైం ఇన్స్టిట్యూషన్స్ ను నియమించాలని, సిపిఎస్ రద్దు చేయాలని కోరారు. పాఠశాలలో అన్ని రకాల మౌలిక వస్తువులు కల్పించి విద్యార్థులకు చక్కని బోధనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముశేర్ల యాదయ్య, ఉపాధ్యక్షులు సంగు వనిత, అక్కెనపల్లి వెంకటాచారి, కోశాధికారి ఇటకాల మల్లేశం, జిల్లా కార్యదర్శులు మెతుకు సైదులు, కే రాజగోపాల్, దొడ్డి స్వామి, బొమ్మగాని ముత్యాలు, సుధర్మారెడ్డి, రవికుమార్, సరోజ, వెంకట్ రెడ్డి, సుమంత్ శ్రీనివాస్, మమత, రమణారావు, నాయకులు పాల్గొన్నారు.

చేసిన పనులకే మళ్లీ శంకుస్థాపనలా..?

- **వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం**

నవతెలంగాణ -హుజూర్‌నగర్‌టౌన్



నియోజకవర్గంలో తన హయాంలో చేసిన అభివృద్ధి పనులకే తిరిగి నేడు రాష్ట్ర మంత్రి కేటీఆర్ చే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారని నల్గొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తాను గృహ నిర్మాణ శాఖమంత్రిగా ఉన్నప్పుడు హుజూర్‌నగర్ పనిగిరి గుట్ట వద్ద మోడల్ కాలనీ నిర్మాణం కోసం 100 ఎకరాల పైచిలుకు స్థలాన్ని ఎండోమెంట్ డిపార్ట్ మెంట్ నుండి హౌసింగ్ డిపార్ట్ మెంట్ గా మార్చామ ని తెలిపారు. అందులో 2160 ప్లాట్లకు 86 కోట్లతో పనులు మొదలుపెట్టి విద్యుత్,నీటి సౌకర్యం కల్పించామన్నారు అంతేగాక రోడ్ల నిర్మాణానికి దాదాపు రూ. 20 కోట్ల డబ్బులు కేటాయించడం జరిగిందన్నారు. ఆపనులు చేసే క్రమంలో దురదృష్టవశాత్తూ రాష్ట్ర విభజన జరిగి ప్రభుత్వం మారడంతో పనులను ఈ ప్రభుత్వమే నిలిపివేసింద ని తెలిపారు.మళ్లీ శంకుస్థాపన చేసిన ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి అర్హులైన పేదలకు అందించాలని అన్నారు. సి ఆర్ ఎఫ్ ఫండ్ క్రింద కీతావారి గూడెం నుండి మునగాల రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించా నన్నారు. ఈఎస్ఐ హాస్పిటల్ కు సంబంధించి డాక్టర్లు , స్టాఫ్ లేరని ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో చూడాలన్నారు. హుజూర్ నగర్ లో ఎమ్మార్వో ఆఫీసు, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆస్పత్రి,కోర్టు మరియురోడ్లు, డివైడర్లు,సెంట్రల్ లైటింగ్,మట్టపల్లి బ్రిడ్జ్,అన్ని గ్రామాలకు రోడ్లు ఈరోజు కేటీఆర్ తిరిగిన రోడ్లు ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని నిర్మాణాలు నా హయాంలో మా ప్రభుత్వంలోనే జరిగాయ ని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూరు చేయించి కృషి చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు మెజారిటీలో ఒక్క ఓటు తగ్గిన రాజకీయాల నుండి స్వచ్ఛందంగా తప్పుకుంటా నని సవాల్ చేశారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు ఈడుపుగంటి సుబ్బారావు ,దొంగరి వెంకటేశ్వర్లు, ఐఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్న గౌడ్, నాయకులు ఎండి నిజాముద్దీన్, అరుణ్ కుమార్ దేశ్ ము ఖ్,తన్నీరు మల్లికార్జునతదితరులు పాల్గొన్నారు.

లాభసాటి పంటలపై రైతులు దృష్టి సారిచాలి

నవతెలంగాణ-అరవపల్లి

నీటి వసతి గల రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక లాభాలు గడించాలని తుంగతుర్తి డివిజన్ ఉద్యానవనశాఖ అధికారి స్రవంతి అన్నారు. మంగళవారం మండలం పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో బొడ్డు ముత్తయ్య నూతనంగా సాగుచేస్తున్న ఆయిల్ పామ్ మొక్కలను నాటే కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు..ఈ కార్యక్రమంలో పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆయిల్ పామ్ కంపెనీ క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు , డ్రిప్ కంపెనీ ప్రతినిధి పసుల సైదులు రైతు బొడ్డు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం

నవతెలంగాణ-నకిరేకల్

రానున్న ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే. యాదగిరిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రాక్షస పాలన జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ, యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి.

నవతెలంగాణ- పెన్ పహాడ్

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, మానసిక ఉల్లాసాన్ని అందించి, దేహదారుఢ్యాన్ని చేకూరుస్తాయని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూముల సురేష్ రావు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన 7 స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో యువకులు ఈ క్రీడలు నిర్వహించడం అభినందనీయమని, క్రీడాకారులు ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్రీడలలో మొదటి బహుమతి రూ.20,016, ద్వితీయ బహుమతి రూ.15,016, తృతీయ బహుమతి రూ.10,016, చతుర్ధ బహుమతి రూ.7,016, విజేతలకు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలకు తేజా విద్యాలయ విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ కోదాడరూరల్

రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాదులో గీతం యూనివర్సిటీలో మంగళూరుకు చెందిన మణిపాల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో విజయం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయిలో చరిత్ర ,ఆటలు, క్రీడలు వినోదం, వ్యాపారం, అనే నాలుగు అంశాల మీద క్విజ్ నిర్వహించారని తెలిపారు. (9)వ తరగతి విద్యార్థులు షేక్. రేహాన్ , మిథున్ సాయి లు 550 పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. జనవరి 14వ తేదీన మంగుళూరు లో జరిగే జాతీయ ఫైనల్ క్విజ్ పోటీలో తెలుగు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించటం జరుగుతుందన్నారు.

కేటీఆర్ సభకు తరలిననాయకులు.

నవ తెలంగాణ.-చింతలపాలెం

కేటీఆర్ సభకు ప్రజలు, నాయకులు భారీగా మండల కేంద్రంతో పాటు, మండల పరిధిలోని గ్రామల నుండి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేసీఆర్ ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టారని, ఆయా కులవృత్తుల వారికి ఎన్నో పథకాలు అమలు చేసారని, గర్భిణిలకు కేసీఆర్ కిట్టు ఇచ్చరని, ఇంకా మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ రెడ్డి, వెంకటరెడ్డి, రామకోటిరెడ్డి, %D%గోవిందరెడ్డి, అమీర్ సాహెబ్, మహత్యం, శ్రీనివాస్, లాలయ్య, రామయ్య, వెంకటేశ్వర్లు, నరేష్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ -నాగారం

మండల పరిధిలోని ఢీకొత్తపల్లి గ్రామంలో భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించినట్లు భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు భయం వికాస్ తెలిపారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 7వ 8వ తేదీలలో నిర్వహించే కబడ్డీ పోటీల్లో ఉమ్మడి జిల్లా క్రీడాకారులు పాల్గొని కబడ్డీ పోటీలు విజయవంతం చేయాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ గౌరవ అధ్యక్షులు పెరుమండ్ల వరుశరాములు ఉపాధ్యక్షులు ఏర్పుల గంగరాజు ప్రధాన కార్యదర్శి లింగాల లక్ష్మణ్ కోశాధికారి పెరుమండ్ల ఏక స్వామి సాయికిరణ్ రఘు బాలరాజు సురేష్ సతీష్ వినయ్ చింటూ మహేష్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం బియ్యం

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన ఆకారం సురేష్ బతుకు తెరువు కోసం హైదరాబాద్కు వెళ్లి ఇటీవలే అనుకోకుండా మృతిచెందగా అదే గ్రామానికి చెందిన బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య శుక్రవారం మృతుని కుటుంబానికి ఒక కింట బియ్యం అందజేశారు. ఆయన వెంట మేడబోయిన యాదగిరి అనంతుల సోమేష్ బండారి శ్రీనివాస్ స్వామి మంగ దుద్ద రమేష్ తదితరులు ఉన్నారు.



సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-మునగాల

స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సిఐటి యు ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాహశీల్దారు గుగులోత్ కృష్ణ నాయక్ అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయ కులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లా డారు. స్కీమ్ వర్కర్లను అందరిని పర్మినెం ట్ చేయాల ని 45వ ఎల్సి సిఫారసులు ప్రకారం కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కా ర్యక్రమంలో సోమంగు ధనలక్ష్మి, కె స రోజనమ్మ%ు%, ఎల్ స్వప్న, జి ధనలక్ష్మి, బి మంగమ్మ పాల్గొన్నారు.